
Vol X
No I



Tuesday
18th February, 1958

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
Official Report

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

Note — In this Part a star (*) at the commencement of the speech denotes confirmation from the member not received in time.

GOVERNMENT PRESS
HYDERABAD
1958

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

(PART II—PROCEEDINGS OTHER THAN QUESTIONS AND ANSWERS)

OFFICIAL REPORT

Twenty-fourth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 18th February, 1958

The House met at Two of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

Questions and Answers

(See Part I)

Condolence Resolution

RE DEATH OF SRI B SAMBAMURTHI, FORMER SPEAKER MADRAS LEGISLATIVE ASSEMBLY

మిస్టర్ స్పీకర్ : ఆంధ్రనాయకులు, భారత స్వాతంత్ర్యసమర సమయమందు అకుంఠితమైన త్యాగమొనరించినవారు, సర్వసంగ పరిత్యాగులు, స్వదేశాభిమానులు, చంచలమైన దీక్షగలవారు ధైర్యశాలి, ఆంధ్రదేశ చరిత్రలోని అన్ని విషయములందున అగ్రస్థానమును అలంకరించిన శ్రీ బులుసు సాంబమూర్తి గారు ఈ నెల రెండవ తేదీన కాకినాడలో పరమపదించిరి Government of India Act క్రింద రాష్ట్ర స్వపరిపాలన ఏర్పడినప్పుడు సమిష్టి మద్రాసు రాష్ట్రములో వారు ప్రథమ స్పీకరుగా పనిచేసి యున్నారు వారా పదవిని సమర్థతతో నిర్వహించారు వారి అస్తమయం వలన తీరని నష్టము కల్గించినది ఇప్పుడు సభా నాయకులు వారి మరణమునకు సంతాపము తెలియచేస్తూ ఒక తీర్మానము ప్రతిపాదిస్తారు

*ముఖ్యమంత్రి (శ్రీ ఎన్ సంజీవరెడ్డి) అధ్యక్షా! ఈ సభ తరఫున నేను ఈ తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

(PART II—PROCEEDINGS OTHER THAN QUESTIONS AND ANSWERS)

OFFICIAL REPORT

Twenty-fourth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday the 18th February, 1958

The House met at Two of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

Questions and Answers

(See Part I)

Condolence Resolution

RE DEATH OF SRI B SAMBAMURTHI, FORMER SPEAKER, MADRAS LEGISLATIVE ASSEMBLY

మిస్టర్ స్పీకర్: ఆంధ్రదేశ నాయకులు, భారత స్వాతంత్ర్యసంగ్రామ సమయమందు అకుంఠితమైన త్యాగమొనరించినవారు, సర్వసంగ పరిత్యాగులు, స్వదేశాభిమానులు, అచంచలమైన దీక్షగలవారు ధైర్యశాలి, ఆంధ్రదేశ చరిత్రలోని అన్ని విషయములందున అగ్రస్థానమును అలంకరించిన శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఈ నెల రెండవ తేదీన కాకినాడలో పరమపదించిరి Government of India Act క్రింద రాష్ట్ర పరిపాలన ఏర్పడినప్పుడు సమిష్టి మద్రాసు రాష్ట్రములో వారు ప్రథమ స్పీకరుగా పనిచేసియున్నారు వారా పదవిని సమర్థతతో నిర్వహించారు వారి అస్తమయం ఆంధ్రులకు తీరని నష్టము కల్గించినది ఇప్పుడు సభా నాయకులు వారి మరణమునకు సంతాపము తెలియచేస్తూ ఒక తీర్మానము ప్రతిపాదిస్తారు

*ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి): అధ్యక్షా! ఈ సభ తరఫున నేను ఈ తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri B Sambamurthi, former Speaker of Madras Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

ఆంధ్రదేశమునుండి వచ్చిన మిత్రులలో చాలామందికి శ్రీ సాంబమూర్తిగారంటే [illegible] వారి అనుచరులుగా వుండి కాంగ్రెసు కార్యక్రమములలో పనిచేసే మహాభాగ్యము చాలామందికి కలిగింది 30 ఏండ్లుగా వారు కాంగ్రెసుకు అమూల్యమైన సేవచేశారు వారు ఆంధ్రుల హృదయాలను చూరగొన్న ప్రియతమ నాయకులు కాని గత 10, 12 సంవత్సరాలనుండి అనారోగ్య కారణంవల్ల రాజకీయరంగంలో చురుకుగా పనిచేసే అవకాశం వారికి లేక పోయింది అయినా వారు కాకినాడలో [illegible] ఆ ఇంటికి వెళ్ళినప్పుడల్లా, వారిని చూచి వారి ఆశీర్వాదాన్ని పొందే మహాభాగ్యం మాకు లభించేది వారు [illegible] ప్రేమ పూర్వకంగా ఆదరించి, ఆశీర్వదించి [illegible] అటువంటి ఉత్తమ పురుషుడు ఈ నాడు మన మధ్య లేరు వారి జీవిత [illegible] అనే చెప్పవచ్చు ప్రతి పోరాటములోను [illegible] వారిలోని గొప్ప గుణం తమ అనుచరుల [illegible] భాగస్వామికమవటం రెండవ గొప్ప గుణం కాంగ్రెస [illegible] కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా వుండి యువకులకు ప్రోత్సాహమిచ్చి పోరాటములు నడిపినవారు సాంబమూర్తిగారు [illegible] 10 [illegible] అనారోగ్య కారణంచేత వారు పడిన బాధను చూచి [illegible] సమయమిది కాదని నేను భావిస్తున్నాను [illegible] శాసనసభాధిపతిగా వుండి భారత దేశములోని శాసనసభలన్నిటికి వారు ఆదర్శప్రాయులైనారని [illegible] వుంటారు అటువంటి ఆంధ్ర నాయకులు, భారత నాయకులు ఈనాడు [illegible] వారి స్మృతికి సంతాపమును సభ తరఫున నేను తెలియచేస్తూ [illegible] కోరుచున్నాను

Mr Speaker Motion moved

*రెవిన్యూమంత్రి, (శ్రీ కె వెంకటరావు) —అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానమును నేను బలపరుస్తున్నాను సుమారు 42 సంవత్సరాల క్రితం నేను Vth Form S S L C చదువుతూవున్న రోజుల్లో కాకినాడలో ఆంధ్ర మహాసభ జరిగింది ఆ సభను చూడటానికి నేను వెళ్ళాను అప్పుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారి దర్శన భాగ్యము కల్గింది ఆరోజుల్లో వారు మంచి ఇంగ్లీషు డిస్టింక్టు [illegible]లో వుండి, న్యాయవాదివృత్తి నిర్వహిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు గడిస్తూ వుండేవారు

1920–21 లో సహాయ నిరాకరణ ఉద్యమం మొదలుపెట్టిన రోజుల్లో వారు తమ న్యాయవాది వృత్తిని వదలి రాజకీయ రంగములో ప్రవేశించారు అప్పుడు నేను కాలేజి చదువు మాని ఈ వుద్యమంలో చేరాను వారు నన్ను నా మిత్రులను ప్రేమతో ఆదరించారు నన్ను నా మిత్రులను ఈ రోజు ఈ స్థానములో వుండేటట్లు తయారు చేసిన మహానాయకులు వారు జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటుగ వున్నప్పుడు వారికి కార్యదర్శిత్వం చేసే భాగ్యం

నాకు లభించింది తరువాత వారు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా వున్నప్పుడు సహాయ కార్యదర్శిగా వుండే భాగ్యం కూడా నాకు కల్గింది 1937వ సంవత్సరములో ప్రధానంగా కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొన్నప్పుడు కాంగ్రెసును ఎదుర్కొన్న జస్టిస్ పార్టీకి, పీపుల్స్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారంచేసి ఘన విజయమును సంపాదించిన కార్య నిర్వాహకులు ఆయన త్యాగాన్ని గురించి చెప్పటం అసాధ్యమైన పని ఆ రోజులు స్ఫురణకు తెచ్చుకుంటూ వుంటే అనేక సంఘటనలు నా మనస్సులోనికి వస్తున్నాయి అవన్నీ ఇప్పుడు చెప్పి సభ కాలాన్ని తీసుకోవటం న్యాయంకాదు

1921 వ సంవత్సరం డిశంబరు నెలలో యింకా అప్పుడు అరెస్టుల అలవాటులేదు అప్పుడే మొదలుపెడుతున్నారు తూర్పుగోదావరి జిల్లాను లొంగదీయడానికి జిల్లా కలెక్టరు బ్రాకెన్ ఊరికే మిలటరీని తెప్పించిపెట్టారు కాకినాడలో కాంగ్రెస కమిటి ఆఫీసు ఒక చిన్న మేడమీద ఉండేది దానిమీద ఒక జండా కట్టారు మిలటరీ, జండా క్రిందనుంచి నడువము, తీసివెయ్యమని పట్టుబట్టారు అప్పుడు సాంబమూర్తిగారు వారియితర మిత్రులు కూడ జండాను దింపకుండా కాంగ్రెస్ ఘన ప్రతిష్ఠను మొట్టమొదట కాపాడారు అంతటివారిపై క్రమశిక్షణ కేసుపెట్టి శిక్షవేయటం జరిగింది తరువాత స్వతంత్రముకావాలా, 'డొమినియన్ స్టేటస్ కావాలా' అనే రోజులలో మనదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యముకావాలని, రంగములోనికి దుమికి కృషిచేశారు 1921 సెప్టెంబరు నెలలో ఆంధ్రకేసరి శ్రీటంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను జరిగిన తూర్పు గోదావరిజిల్లా రాజకీయ మహాసభలో దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యము కావాలనే తీర్మానాన్ని ప్రతిపాదించారు తరువాత సాంబమూర్తిగారు ఉప్పు సత్యాగ్రహములో మొట్టమొదటవరుసగా జైలుకువెళ్ళారు 1932వ సంవత్సరంలో గాంధీ ఇర్విన్ ఒడంబడిక జరుగుతున్నప్పుడు కాకినాడలో వాలంటీర్ ట్రయినింగుకు పెద్దకేంపు పెట్టారు ఆంధ్ర రాష్ట్రంలో పెద్దపెద్ద కాంగ్రెస్ నాయకులంతా అందులో శిక్షణపొందినవారే! ఇంతలో హఠాత్తుగా జనవరి 4 న గాంధీగారిని అరెస్టుచేశారు 4 వ తేదీ సాయంత్రం వాలంటీర్సును డిస్పర్సు చేస్తూ Town Hall దగ్గర సాంబమూర్తిగారు, పరుపల్లి సత్యనారాయణగారు ఉపన్యాసము చెప్పుతూంటే పోలీసులువచ్చి వారిని వాలంటీర్లను చితుకగొట్టడం ప్రారంభించారు అప్పుడు సాంబమూర్తిగారికి గడ్డం ఉండేది ఆగడ్డాన్నిలాగి క్రిందపడద్రోసి గుండెలమీద లాఠీకొట్టారు నేను, నామిత్రుడు పళ్ళంరాజ కాకినాడవెడుతూ, నిడదవోలు స్టేషన్‌లో ఆగితే సాంబమూర్తిగారు పోయారనిచెప్పారు మేము కాకినాడ వెళ్ళాము దైవకృపవల్ల ఆయన మరణించలేదు కాని మరణావస్థలో యున్నారు ఈరకంగా అనేక సందర్భాలలో ఆయన తమయొక్క ధైర్యసాహసాలను, దూరదృష్టిని ప్రదర్శించి,ఆంధ్రరాష్ట్రంలోవినుతికెక్కినటువంటి మహానాయకులలో ఒకరు ఆయన త్యాగాన్నిగురించి శ్రీమతి సరోజినీనాయుడు 1923 కాంగ్రెస్ మహాసభలోచెప్పింది అప్పటికి 4 నెలల క్రిందట, వారి ఏకైకపుత్రుడు సుబ్రహ్మణ్యము మరణించితే,ఆదికూడ లెక్క చేయక అంగవస్త్రం ధరించి కాకినాడ కాంగ్రెస్‌నునిర్వహించిన మహా ధీశాలి తరువాత శ్రీ సాంబమూర్తిగారు మదరాసు అసెంబ్లీ స్పీకరై అద్భుతముగా, స్వతంత్రముగాకూడ వ్యవహరించి కార్యక్రమమునునడిపించిరి మేమంతా కొత్తగా శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మమ్ములను ప్రోత్సహించి, ఎంతపెద్దవాళ్ళనుంచున్నా, మాచేత మాట్లాడించి

శాసనసభా కార్యక్రమమును, మా బాగాలవాటింకే న సంగతి విమానుతలు ఎమి రుకాడ లప్పటి శాసన సభలో సభ్యులు తరువాతవారు అనేకసార్లు జైలుకు వెళ్ళారు తరువాతవారు కాంగ్రెస్ కార్యక్రమాలపై కొంత అభేదంవచ్చి, కాంగ్రెస్‌నుంచి బయటకు వెళ్ళినప్పుడు, 1955వ సంవత్సరంలో గోపాలరెడ్డిగారు రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు వారిని కోరినప్పుడు, తిరిగికాంగ్రెస్ లో ప్రవేశించి, ఈ రెండేండ్లలో కూడ చాలాబలంగా సహాయంచేశారు సాంబమూర్తిగారికి చివరికాలంలో, ఎందుకు అంతబాధ దేవుడు యిచ్చాడో తెలియదు, కొంచవం పెరాలసిస్‌వచ్చి నడవలేక, చాలకష్టమైన పరిస్థితిలో వారు ఉండగా, నేను 1½ నెలల క్రితము వారిదర్శనం కోసముపెడితే వారిప్రక్క కుర్చీలో కూర్చున్నప్పటికి, మాటకూడ వినిపించలేదు అటువంటి పరిస్థితిలో ఉండికూడ నన్నులడిగిన ప్రశ్నపమోయం గవర్నమెంటు ఏలాగుడుస్తోంది? రాజ గోపాలాచారి మళ్ళీయిట్లా మారిపోయేడు ఏమిటి? ఈ రెండు ప్రశ్నలువేశారు ఆయన ఆంధ్రరాష్ట్ర సాధనకోసము చేసినకృషి లద్వితీయమైనది, అద్భుతమైనది, రాష్ట్రంతోపాటు మద్రాసు పట్టణం కావాలని పట్టుబట్టారు పొట్టి శ్రీరాములుగారి లత్మార్పణ వారియింటిలోనే జరిగింది ప్రతి ఉద్యమాన్ని ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్ళి, భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చేదాక, ఆంధ్రరాష్ట్రం వచ్చాక, ఆంధ్రప్రదేశ్ వచ్చేదాక కూడ జీవించిఉండి, దేశానికి, వారుచేసినసేవ మరువడానికి వీలులేదు దురదృష్టంగా ఆంధ్రులు మరచిపోయే పరిస్థితికాదు అటు వంటి మహావ్యక్తి యొక్క నిర్యాణానికి మనసభవారు తమయొక్క సానుభూతిని ప్రకటించే సమయంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తూ నా మనస్సులోఉన్న శోకాన్ని చెప్పేటటువంటి అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞుణ్ణి

*శ్రీ ఆర్ నారాయణరెడ్డి (భువనగిరి) అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను శ్రీ సాంబమూర్తిగారి గురించి, నాకు వారితో ఎక్కువ పరిచయ భాగ్యము లేదు అనుకోండి 1930 లో నేను కాకినాడ వెళ్ళాను సత్యాగ్రహ సిబిరములో, ఆనాటి ఉద్యమంలో పాల్గొనేందుకు వెళ్ళాను అప్పటికే వారు జైలులో యున్నారు తరువాత ఒకటి రెండు సార్లు వారితో కలసి కొద్దిగా మాట్లాడే అవకాశం కల్గింది కాని మొత్తం మీద సాంబమూర్తిగారి యొక్క త్యాగము వారు చూపించిన అఖండమైన ధైర్యము నన్ను ఉత్సాహవంతుణ్ణిగా చేసింది ఎంతోమంది ఆంధ్రులు ఉత్సాహవంతులు అయినారు శ్రీ సాంబమూర్తిగారు ఒక ఖచ్చితమైన సామ్రాజ్య వ్యతిరేకి ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్య అధికారులతో పోరాడి, వారు సామ్రాజ్య వ్యతిరేకోద్యమ నాయకత్వము వహించి, ఆంధ్ర దేశంలో ఒక చక్కని ఉదాహరణగా యువకులకు చూపించారు ఈ తీర్మానములో వారిని గురించి ఒక్క Speaker of Madras Assembly అనే ఉంది. నేను దానికి ఆక్షేపణ తెలుపడము కాదు మన అధ్యక్షుల వారు చెప్పిన కొన్ని గుణ గణాలు కూడా ఆ తీర్మానంలో చేరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను అపారమైన దేశభక్తితో, దేశానికి బ్రహ్మాండమైన సేవ చేశారు ఎంతో త్యాగము చేశారు వకాలతు వృత్తిని వదలుకొన్నారు ఈ విషయాలు కొన్ని అయినా తీర్మానంలో వేసియుంటే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ విరమిస్తున్నాను

*శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు (వడమాలపేట) అధ్యక్షా! మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తి గారియొక్క ఆధ్వర్యమున ఈ దేశ సేవకు పాటుపడవలసిన భాగ్యం నాకుకూడా 1931 సం లో కల్గింది ప్రప్రథమంగా కాంగ్రెసు ప్రభుత్వాన్ని స్వీకరించినపుడు, 1937వ సంవత్సరంలో శ్రీ రాజగోపాలాచారిగారి ఆధ్వర్యమున ప్రభుత్వం ఏర్పడినప్పుడు శ్రీ సాంబమూర్తిగారు స్పీకర్ పదవిని అధిష్టించారు అది పెద్దలు సుమారు రెండు సంవత్సరములు వారు చూపినటువంటి బ్రహ్మాండమైన కార్యదీక్ష, పట్టుదల మేమందరంకూడా తమతోపాటు చూచి ఎంతో గర్వపడే వారం వీరు ఏవిధమైన దుర్నీతిలేక యధావిధిగా గొప్ప సాంప్రదాయాన్ని అనుసరించి ఒక గొప్ప సభయొక్క కార్యక్రమాన్ని నడపగలరా? అని చాలామంది సందేహించారు కాని శ్రీ రాజాజీగారు నిన్న మొన్న ఇచ్చినటువంటి స్టేటుమెంటు ప్రకారం వారు ఎంత దీక్షతో, ఎంత శక్తి సామర్థ్యాలతో ఆ కార్యాన్ని నిర్వహించారో మనమందరం ప్రత్యక్షంగా చూచినవారమే శ్రీ నారాయణరెడ్డిగారు చెప్పినట్లు వారు కేవలం స్పీకరే కాదు అటువంటి మహామహులు ఎందరో మనలను విడచి వెళ్ళిపోతున్నారు వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికి వారు చేసిన త్యాగాల ఫలితంగానే, మనం స్వతంత్రులమై, మేము మనుష్యులమే అని చెప్పుకుంటూ, మన దేశం తలెత్తుకొని తిరగడానికి అవకాశం కల్గింది కాబట్టి ఏపార్టీ వారైనా సరే, ఏ ఉద్దేశ్యాలు కలవారైనా సరే, దేశభక్తులమనుకునే వారందరికి కూడా, వారియొక్క నిర్యాణానికి సంతాపం తెల్పక తప్పదు

శ్రీ సాంబమూర్తిగారి ఆధ్వర్యాన 1939 సం లో దేశంలో జరిగిన పోరాటంలో నాకు కూడా పాల్గొనే భాగ్యం కల్గినందుకు నేను ఎంతో గర్విస్తున్నాను అట్టి వారియొక్క మహాగుణ గణాలను ముఖ్యంగా చెప్పుకోవలసి ఉన్నది స్వార్థపరత్వం లేకపోవడం, నిస్వార్థంగా ఏ కార్యాన్నయినా చేయడం, తమకు లేక పోయినా కూడా తమ అనుచరులకు బాధపడటం వారికి ముఖ్యం అటువంటి మహామహులు మనలను, దేశాన్ని వదలిపోయినారు అటువంటివారు అనేకమంది యిదివరకు వెళ్ళిపోయారు శ్రీ ప్రకాశం, బులుసు సాంబమూర్తిగార్ల యొక్క ఆధ్వర్యాన 1939 సం ఆ తర్వాత జరిగిన పోరాటాలు మరువుకరానివి కాబట్టి నేను ఇప్పుడు మనవి చేసేది ఏమంటే కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో నాకు తెలియదు, కాని మన ఆంధ్ర ప్రభుత్వమైనా మన ఆంధ్ర రాష్ట్రంలో పుట్టి, పెరిగి మన దేశానికి—ఆంధ్రదేశానికే కాకుండా, మన యావత్ భారత దేశానికి—మహోపకారముచేసి మహాత్యాగం చేసిన వీరులయొక్క చరిత్రసమగ్రంగా తయారు చేయించి దానిని ప్రచురించడానికి సత్వరం పూనుకోవాలని నేను మనవి చేస్తూ, నా హృదయపూర్వకమైన సంతాపాన్ని తెలియచేస్తున్నాను

*శ్రీ బి రత్నసభాపతి (బద్వేల్) —అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన సంతాప తీర్మానాన్ని, సోషలిస్టుపార్టీ తరఫున, నేనుమనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను ఇంతవరకు ముఖ్యమంత్రిగారు, శ్రీ వెంకటావ్రావు, నారాయణరెడ్డి, రామకృష్ణరాజుగార్లు శ్రీ సాంబమూర్తి గారితోవున్న పరిచయంవల్ల, వారికి వీరికి మధ్య ఏర్పడిన సంబంధాలు, ఆరోజుల్లో జరిగిన సంఘటనల గురించి స్మృతికి తీసుకువచ్చారు అటువంటి భాగ్యంనాకులేదు వారికి నాకువున్నటువంటి వయస్సుతేడావల్ల వారిని కనీసము దర్శనం చేసుకొనేభాగ్యం కూడా అప్పటికి నాకు కల్గలేదు కానీ

వారు చేసినటువంటిత్యాగం, కాంగ్రెస్ పోరాటంరోజుల్లో వారు ఎంత ధైర్యసాహసాలతో ఆంధ్రదేశంలో పోరాటం జరిపిందికూడా, ఈ రోజున ఆంధ్రదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన భాగంగా ఏర్పడింది వారుచేసినటువంటి ప్రతి కార్యక్రమాన్ని, నడిపించినటువంటి ప్రతి పోరాటం కూడా యీ రోజున ఆంధ్రదేశ చరిత్రలోనేకాకుండా, స్వతంత్ర భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయవలసినటువంటి సంఘటనలు జరిపారు ఆయన చనిపోయిన తరువాత ఆంధ్రదేశంలో జరిగిన గగ్గోలు, సంతాపము, వారు ఏ రాజకీయపార్టీకి చెందినవారైనప్పటికిని, అన్ని పత్రికల్లోను శ్రీ సాంబమూర్తిగారిని గురించి పొగడ్తలు వెలువడ్డాయి వారు చనిపోయినందున, అటు రాజకీయరంగంలో ఎంతకొరత ఏర్పడిందో యీ రాష్ట్రాలంతా కూడా ఎంతబాధపడుతోందో అది ఒక నిదర్శనగా రుజువుచేస్తోంది ఇంతకంటె సేవ వారి గురించి ఎక్కువ చెప్పవలసిన అవసరం ఏమీ లేదు ఇదివరకు మాట్లాడినవారందరు చెప్పారు సోషలిస్టుపార్టీ తరఫునవాళ్లు ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — అధ్యక్షా! నా తరఫు, కాంగ్రెసు తరఫున ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ సాంబమూర్తిగారిని 1923 లో మొట్టమొదటి సారిగా కాకినాడ కాంగ్రెసుకు వలంటీరుగా నేను వెళ్ళినప్పుడు చూడడం జరిగింది అంతకు ముందు Civil Disobedience Committee లో మోతీలాల్ నెహ్రూగారు విఠల్ భాయి పటేల్గారు గుంటూరు వచ్చినప్పుడు కూడా వచ్చారని అన్నారు నాకు జ్ఞాపకము లేదు ఇది మాత్రం ప్రత్యక్షంగా నాకు తెలుసు అప్పటికి కుమారుణ్ణి కోల్పోయి రంగంలో దూకి పని చేస్తున్నటువంటి సాంబమూర్తిగారు, నాకళ్ళకు ఎదురుగ ఇప్పటికి కదలాడుతు ఉన్నారు సాంబ మూర్తిగారు ఒక ఉద్యమం ఆంధ్ర జీవితంలో వున్నటువంటి త్యాగానికి నిదర్శనం సాంబమూర్తిగారు అకుంఠితమైన ఉత్సాహంతో నిరంతర ధైర్యంతో జనాన్ని ఉత్తేజపరచి యువకులను వుర్రూతలూగించేటటువంటి మహానాయకుడు సాంబమూర్తిగారు 1909 సంవత్సరంలో విజయనగరం కాలేజీలో ఫిజిక్సు లెక్చరరుగా చేరారు కాని ఆ తరువాత కాకినాడలో లాయరుగావున్నారు 1918లో Home Rule Government రాగానే దానిలోకి చేరారు శ్రీ కళా వెంకటరావుగారు చెప్పినట్లుగానే జాతీయ వుద్యమంలోకి దూకిన రోజునుంచి, చివరి నిమిషంవరకు కూడా తనయొక్క త్యాగ ధనంతోనే సొంత మేడలు కట్టారు, దేశాన్ని నిర్మించారు, స్వాతంత్ర్య వుద్యమాన్ని నిర్మించారు స్వాతంత్ర్యాన్ని సాధించారు ముఖ్యంగా వారు కాంగ్రెసును బలపరుస్తున్న సమయంలో Arms పట్టుకోవడమా? లేదా? అన్నటువంటి సమస్యమీద, నాగపూర్ సత్యాగ్రహంలో తాను నాయకత్వం వహించి జాతీయ జండా, Arms రెండూ కలసినటువంటి ఒక మహా ఉద్యమాన్ని నడిపారు దానికన్నా కూడా చాలా గొప్పది ఇంకొక విషయమున్నది ఇంగ్లీషు సామ్రాజ్య వాదులకు బంటుగా నిలబడి ప్రజానీకాన్ని నాశనము చేసినట్టి నీల్ దొర విగ్రహం మద్రాసులో వుంచితే "దానిని చూడటమే మాకు అవమానము గనుక అది వుండడానికి వీల్లేదు" అనినడిబజార్లో చెప్పి అది తొలగించే వరకు కూడా నిరంతరం వాలంటీర్లను పంపించి, నీల్ సత్యాగ్రహాన్ని మహోద్ధృతమైన వుద్యమాన్ని నడిపించారు నీల్ విగ్రహాన్ని యీనాడు ఏ మూలో పారేసినటువంటి పనిని చేసింది ఆయనగారే నని చెప్పక తప్పదు

దేశం అంతా కూడా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి తండ్రియైనటువంటి మోతీలాల్ నెహ్రూగారి నాయకత్వాన ఏర్పడిన కమిటీ **Dominion Status** వరకు ఇచ్చినా సరేనని నిర్ణయించితే 1927లో మళ్ళీ నెహ్రూ కమిటీకి ఏ జవహర్‌లాల్ నెహ్రూ ఆనాడు కార్యదర్శిగా ఉన్నాడో, ఆ జవహర్‌లాల్ నెహ్రూ కార్యదర్శిగా, ఈ సాంబమూర్తిగారు అధ్యక్షులుగా **Independence League** ను ప్రారంభించి, మా దేశానికి ఏమాత్రము లొంగుబాటు లేనటువంటి సంపూర్ణ స్వరాజ్యం కావాలని చెప్పినటువంటి వీరుడు, ధీరుడు, దేశం వెంట్రుకల్ని కూడా పురూరిలలూగించి నటువంటి మనిషి ఆ సాంబమూర్తిగారన్న విషయం మనకు తెలుసు

అంతే కాదు, 1930 సం ఉద్యమాన్ని ఉగ్రరూపంతలూగించింది కూడా ఆయనయే దానిని సహించలేక సాంబమూర్తిగారిని డప్పుల సుబ్బారావు మింగాలని, డా బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం గార్ని ముస్తఫాలీఖాన్ మింగాలని యిద్దరు కృత నిశ్చయులై యిటు రాజమండ్రి బజార్లలో సుబ్రహ్మణ్యంగార్ని అటు కాకినాడ మహాసభ మధ్యలో సాంబమూర్తిగారిని యిద్దరినికూడా చంపాలనే ఉద్దేశంతో కొట్టి, కొట్టి, చచ్చిపోయాడని అవతల పారేస్తే మనందరి అదృష్టవశాత్తు ఆ సామ్రాజ్యవాదం నశించిపోయిందే కాని ఆయన మాత్రం జీవాలతో మన మధ్య నిలబడ్డారు పోరాటం సాగించే ఆ రోజులు జ్ఞాపకం చేసుకొంటే యీనాటికీ సాంబమూర్తిగారి నిజ స్వరూపం మనందరికి కనపడుతుంది ఆయనను మనం మర్చిపోవచ్చును కాని, బహుశా ఆయనతోటి సన్నిహితంగావున్న వారు ఎవరు కూడా ఆయన ఏమోయ్ అని పిలిచేమాట జ్ఞప్తి వుంటుంది ఆయనలో వున్నటువంటి ఆ ఉదారత్వాన్ని, ఆ సన్నిహిత సంబంధాన్ని, ఆ జాతీయ ప్రేమను, ఆ దేశభక్తిని మరచిపోవడం కష్టం, మరచిపోలేరు కూడా తరువాత వారు హిందూస్థాన్ సేవ దళాన్ని ప్రారంభించిన వారిలో ఒకరు ఆయన 1928 వ సం లో హిందూస్థాన్ సేవ దళానికి అధ్యక్షత వహించారు ఆ తరువాత 1932 వ సం లో దానిని స్థాపించారు అదే ఆంధ్ర దేశంలో పెద్ద ఉద్యమంగా పరిణమించి యువకుల నందర్ని గొప్ప వుత్సాహ పరచినటువంటి వుద్యమం

ఆ తరువాత కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి జస్టిస్‌పార్టీ తీవ్రంగా పోటీచేసింది ప్రజానీకం కాంగ్రెసు వెనుక వున్నది ఒక్క జమీందారు, చల్లపల్లి రాజా శ్రీ కె వి నాయుడుగారు వీరిద్దర్ని మినహాయిస్తే జస్టిస్ పార్టీ తరఫున ఆ ఎన్నికలలో ఎవరు నెగ్గలేదు సీట్లన్నీ కూడా కాంగ్రెస్‌కు దక్కినాయి విజయభేరి మోగించి, పరాయి ప్రభుత్వానికి యీ దేశంలో స్థానం లేదని చెప్పి నిరూపించినటువంటి ఉద్యమాన్ని వారు నడుపించారనే విషయాన్ని మనం మర్చిపోకూడదు ఆ తరువాత 1935వ సంవత్సరంలో యేర్పడిన ఒక రాష్ట్ర స్వాతంత్ర్యాన్ని భారత రాజ్యాంగ చట్టంరీత్యా 1937 లోఏర్పడిన అసెంబ్లీకి స్పీకర్‌గా ఎవరవుతారని చూచారు ఆనాడు రాష్ట్రపతిగా ఉండే అవకాశము మనకులేదు ఉన్నదల్లా స్పీకరు పదవిమాత్రమే స్పీకర్ ఎవరవుతారా అని జనమంతా ఉత్సాహంతలూగుతూ చూచారు సాంబమూర్తిగారు స్పీకర్ అయినారు సాంబమూర్తిగారు కాగానే అందరికి కూడా నవ్వొచ్చింది ఇదేమిటి, ఈయన గోచిపాతరాయుడుగా ఇక్కడ కూర్చుంటే ఎలాగుంటుందో! అని తలంచారు కాని,

House కాదు దేశంపెంతముకూడ ఆయన ఇచ్చే నిర్ణయాలతోటి ఉత్సాహితులాగి పోయేది ఏ నిమిషములో ఏమి జరుగుతుందో, సింహాము ఎవరిమీద పడుతుందో అన్నటువంటి భయంతోటి గవర్నరు ఎదురు చూచిన రోజులవి అటుతరువాత ఎందరూ కూడా యుద్ధాన్ని వ్యతిరేకించిన సమయంలో కాంగ్రెసు మంత్రి వర్గాలన్నీ గవర్నమెంటు వారు అక్కరలేదని ఇవతలికి వొచ్చాయి వారు కూడ అవతలకు వొచ్చేసారు అప్పుడు కూడా ఎప్పుడైనా అడిగితే నవ్వుతూ అనేవారు "స్పీకరును తొలగించడానికి వీరు ఎవరోయ్" అనేవారు ఆరు రోజులలో కూడా స్పీకరును తొలగించడానికి వాళ్ళకు వీలుకాలేదని House ఉన్నా లేక పోయినా స్పీకరు Continue అవతాడన్నటువంటి ఒక తీర్మానాన్ని వారు తీసుకొని వచ్చారు అదే సూత్రాన్ని ఈ నాటి వరకు అనుసరిస్తున్నాము ఆ తరువాత ఇక ఆంధ్ర రాష్ట్రము విషయంలో ఆంధ్ర రాష్ట్రమన్నది ఆలోచన అభిమాన దేవత శ్రీ పొట్టి శ్రీరాములుగారు సత్యాగ్రహము చేస్తున్న ప్రక్కన ఉండి పూర్తి ఉత్సాహాన్నీ ఇస్తూ నడిపినటువంటి వీరుడు ఆయన ఆ తరువాత వారు ఆరోగ్యాన్ని కోల్పోయారు

ఒక్కొక్కసారి చూస్తే చాల దిగులు వేసేది ఒక తరమునాటి మనుష్యులంతా, ధృవతారలన్నీ రాలిపోతున్నారని చెప్పవలసినటువంటి దిగులు కనిపిస్తుంది కాని దిగులు పడవలసిన పనిలేదు ఎందుకంటే కొన్నాళ్ళకైనా పడిపోక తప్పదు ఆ మనుష్యులు చేసిన త్యాగములు, ఆ మహానుభావులు చూపిన మార్గము ఆ మహానుభావులు నెలకొల్పిన నిజాయితీ వాటికోసం మనము బద్ధకంకణులమై ఈ నాటినుంచైనాసరే మనము సర్వత్యాగము చేసి ప్రజానీకానికి సేవ చేయడానికి సంసిద్ధులమై దృఢ ప్రతిజ్ఞ తీసుకుంటే వారియెడ మనము చూపేటటువంటి సానుభూతి నిజమైన సానుభూతి అవుతుందని నేను మనవి చేస్తున్నాను మనము వారి ఆశయాన్ని, ఎవరైతే స్వతంత్రపోరాటంలో, ప్రజానీక సేవలో నిరంతరంగా సర్వత్యాగము చేసినారో "నాకేమీ అక్కర్లేదు, ఎదుటివారికొరకై చాలు" అని అన్నటువంటి సాంబమూర్తిగారిని జ్ఞాపకము చేసుకోవాలి ఆయన ఇతరులువస్తే సంతోషించేది ఎప్పుడంటే వారు బాగా తింటే "తినండోయ్, తినండోయ్! పనిచెయ్యండి" అని అనేవారు కావలసినంత తిని నిద్రపోకుండా పనిచెయ్యండి యువకులంతా వాలంటీర్లుగావస్తే తిండితిను అని రెక్కపట్టుకొని ముందుకు తోసేవారు నీవు ఆరు ఇడ్లీగనుక తిన్నట్లయితే నీవు సరిగా పనిచేసేటటువంటివాడవు అవుతావన్నారు నాతో నాకు చేతకాదండి అన్నాను "అయితే నీకు చేతకాదోయి పనిచెయ్యడం" అన్నారు వాలంటీర్లు వస్తే దూరంగా పైలున్నరలో ఉంచే పద్ధతికాకుండా రాగానే కౌగలించుకొని "తిండితినమందు" అనేవారు తిండి పెట్టేటటువంటి నాయకులు నాకు ఇద్దరు కనబడ్డారు డాక్టర్ సుబ్రహ్మణ్యం గారు ఒకరు, రెండవవారు సాంబమూర్తిగారు వీరిద్దరే మర్యాదగా అందరూ తిండిపెట్టి వచ్చుకొని యువకులచేత పనిచేయించారు ఆనాటి రోజులు జ్ఞాపకము ఉంచుకుంటే మళ్ళీ నూతనశకంలో యువకులు కూడా ఉద్యమము లోనికి రావడానికి సాంబమూర్తిగారి పటము ప్రతి రోజు జ్ఞాపకముచేసుకొంటూండాలి వారికి వినమ్రులమై అనేక జోహార్లను సమర్పిస్తూ వారియొక్క సేవను త్యాగములను మన బాటగా నిర్మించుకొందామని కోరుతూ నేను సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ బసవమానయ్య (అందోలు) —అధ్యక్షా! మహానుభావులు సాంబమూర్తిగారి మరణానంతరము సానుభూతి తెలుపుటకు తెచ్చిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, గౌరవ రెవెన్యూ మంత్రిగారు చెప్పిన విషయాలు అన్నీ అందరు సభ్యులకు తెలిసాయి. మా చిన్నతనములో పత్రికలలో వారిని గురించి అన్నీ చదువుతూ ఉండేవారము. వారు సామ్రాజ్య విధానాన్ని ఏ విధంగా ప్రతిఘటించారో, వారి ధైర్యము, త్యాగము, నిస్వార్థత వగైరా, వాటి నన్నింటిని కూడా పత్రికల ద్వారా మేము చదువుతూ ఉండేవారము. మన ప్రభుత్వంలో యొక్క మంత్రులు ఎంతోమంది వారి సహాయకులుగా పనిచేసి వారిని మార్గదర్శకంగా ఉంచుకొన్నారనే విషయము ఇప్పుడు తెలుసుకొనగా చాల సంతోషమైనది. వారి యొక్క ఆదర్శాలను అమలులో పెట్టుతూ, మరియు దేశ అభివృద్ధికై ప్రయత్నిస్తూ సాంబమూర్తిగారి మరణానికి సానుభూతి తెలుపుతూ, వారి ఆత్మకు శాంతిని నెలకొల్పుటకై భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీమతి సి. అమ్మన్నరాజ (అత్తిలి) —అధ్యక్షా! ఈరోజు సాంబమూర్తిగారు చనిపోయిన విషయంగా ఈ తీర్మానము ప్రవేశ పెట్టబడింది. తీర్మానానికి ముందే మీరు వారిని గురించి కొన్ని విషయాలు చెప్పారు. ఆ విషయాలు అన్నీ కూడా తీర్మానములోనే పెట్టి వారిని గురించి ఇంకా విపులంగా అందరికి తెలిసేలాగ తీర్మానాన్ని చేస్తే బాగుంటుందని అనుకుంటాను. రావి నారాయణరెడ్డిగారు చెప్పినట్లు వారు ఆంధ్ర దేశంలో అందరికీ తెలుసు. ఆంధ్ర దేశము బయట, ఇండియా మొత్తంమీద వారు పెద్ద త్యాగమూర్తుల శ్రేణిలో ఉండి, అనేక బాధలు పడి శ్రీ వెంకటాద్రిగారు చెప్పినట్లు విప్లవకారులు కూడా దేశసేవ చేసిన వారిలో ఒకరు. వారు స్పీకరుగా ఉన్నప్పుడు "ఎసెంబ్లీ మెంబరుగా" ఉండే అదృష్టము నాకు కల్గింది. కాబట్టి వారు నాకు తెలుసు. స్వలాభము కోరకుండా, దేశ సేవ, దేశ భక్తి, అన్నదే ఆయన ఆశయము. నాకు ఇది కావాలి, ఇది లేదు అన్న విచారం లేకుండ ఎప్పుడూ సంతోషంగా అందరు పైకి రావాలని కోరేవారు. "ఈ విధంగా నీవు చేసినట్లైతే నాకు బాగుంటుందని" చెప్పి ప్రతి ఒక్క చిన్నవారికి కూడా ఉత్సాహము, ప్రోత్సాహము ఇచ్చి అందరూ పైకి వస్తే సంతోషించే టటువంటి గొప్ప వ్యక్తి ఆయన. శాసన సభలో ఆయన స్పీకరుగా ఉన్నప్పుడు, క్రొత్త క్రొత్తగా అందరూ మెంబర్లు అయినప్పుడు మొదటసారి ఎసెంబ్లీలో వారు ఏ చిన్న ఉపన్యాసము ఇచ్చినప్పటికీ కూడ, వారిని తన రూముకి పిల్చి లేక కలుసుకొన్నప్పుడు ఎంతో సంతోషించి, చాల బాగ మాట్లాడావని చెప్పి ప్రోత్సాహము ఇస్తూ ఉండేవారు. వారు ఎటువంటి పదవులలోకి వచ్చినా కూడా ఎంతో సంతోషించేవారు. తనకు ఎవరైనా ఏదైనా ఇస్తే "నాకు అక్కరలేదు, ఫలానా వారికి ఇస్తే చాలు నాకు అదే సంతోషమని" తప్పుకొనే మనిషిని వారిని నొక్కరినే చూచాను. పూర్తిగా దేశముకొరకు త్యాగమూర్తులుగా పుట్టిన వారు వారిని చెప్పడానికి సంకోచమేమీ ఎప్పుడూ లేదు. ఈలాంటి త్యాగమూర్తులు, దేశ భక్తులు చాల కొంచెము మందే ఉన్నారు. ముఖ్యంగా వెనుకబడియున్న స్త్రీలను, అణచి వేయబడిన అనేకమందికి ప్రోత్సాహమిచ్చి వారందరిని కూడా చాల పట్టుదలగా పైకి తెచ్చి, వృద్ధిలోకి తీసుకొని వచ్చిన సాంబమూర్తిగారు పోవడం చాల విచారకరము. కానీ కాకినాడ వెళ్లి

నప్పుడు కూడ ఎంతో సంతోషంగా ఎప్పుడూ నవ్వుతూ ఉండే మనిషి అంత పెద్ద బాధలో [illegible] చూచి వారిని చూడడానికి ఇష్టం లేకుండా వచ్చేసేదానను చూచి [illegible] మరి వారికి సుఖమూ లేదు అన్నట్లుగా ఉండేది ఇటువంటి బాధ [illegible] మందికి ఎందుకు పెడతాడో కూడ తెలియదు స్పీకరుగా, కాంగ్రెసు [illegible] టప్పటికి, వారికి, చాల సమర్థతతో దాంఛిచూసి, భయపడక ఇది చెయ్యవో [illegible] లేదని precedents కు అడుముకొనక, తెలుగులో [illegible] మాట్లాడాలో, అప్పటికి అప్పుడు Decision ఇస్తూ చక్కగా చెయ్యగల్గేవారు [illegible] టి వ్యక్తిని మన దృష్టిలో నుంచుకొని ఆ విధంగా మనము కూడ [illegible] సేవచెయ్యడానికి తయారు కావాలి ఆ విధంగా [illegible] ఆయన ఉన్న కాలంలో ఆయన మనస్సుకు, సంతోషం [illegible] ఇప్పటికైనా భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని కూర్చాలని భగవంతుని [illegible] తీర్మానంతో ఏకీభవిస్తున్నాను

*శ్రీ పి కోదండ రామయ్య (పోలవరం) —అధ్యక్షా! 40 సం [illegible] చరుడ నైనటువంటి నేను [illegible] మిత్రులం కళా వెంకటావుగారితో [illegible] శ్రీసాంబమూర్తిగారికి [illegible] బాధ్యత వుండి ఇక్కడ నిలబడ్డాను

సముద్ర విహారము చేస్తున్నప్పుడు ఆ సాంబశివుడు ఎలాగైతే [illegible] అలాగే సాంబమూర్తిగారు స్వాతంత్ర్య పోరాటంలో [illegible] గాంధీగారి నిర్వచనం ప్రకారం దరిద్రనారాయణుడెవరయ్యా అంటే శ్రీసాంబమూర్తిగారు [illegible] చెప్పాలి ఆయన విద్యార్థి దశలో నాకు తెలియదుగాని [illegible] ప్లీడరుగిరి ప్రారంభించినప్పటి నుండి బాగా ఉన్నస్థితి కలిగేవరకు [illegible] ప్రముఖ పాత్ర వహించి, నాయకులై ఉద్యమాలను నడపడంలో [illegible] ఈ వేళ ఆయన సంగతి చెప్పాలంటే దేశ స్వాతంత్ర్యం విషయం [illegible] మొదటిగా " స్వాతంత్ర్యం, సంపూర్ణ స్వాతంత్ర్యం ఈ దేశ లక్ష్యం " [illegible] చేసి కాంగ్రెసులో తీర్మానాన్ని తీసుక వచ్చేటటువంటి ప్రయత్నం [illegible] దానికోరకై శిక్షపొంది బళ్ళారి జైలులో యున్న సంగతి మీ కందరికీ తెలుసును ఏ [illegible] సరే ఆయన నమ్మినప్పుడు దానిని సంపూర్ణంగా జయించే వరకు గూడ పట్టుదలతో చేసేటటువంటి జీవుడాయన వెంకటావుగారు యింకా యితరులు ఆయనగురించి చెప్పారు ఆయన ఈ దేశంలో లక్షలకొలది పనులు చేశారు కాని ఒక్క ప్రతిఫలము గూడ కోరలేదు తన క్రింద పని చేసేటటువంటి వారందరికి ఆయన డబ్బు విరజిమ్మేవాడు వాడపల్లి కేసులు, యింకా యితర ఏ కేసులు విషయం వచ్చినా సరే ఏ విధమైన జంకూ గొంకూ లేకుండా, ఎవరి దగ్గరకైనా వెళ్ళి వ్యవహారం జరిపించేవారు ఏ కార్యము తలపెట్టినా తన పటాలమ్ము వెనకాలవుండేది ఏ కార్యానికి మనుష్యులు, ధనం కావాలో ఆ రెండూ కూడా ఆయన పని చేసినప్పుడల్లా హెచ్చుగా కనపడేవి

శ్రీ ప్రకాశం, సాంబమూర్తిగార్లను అక్కన్న, మాదన్నగారని సామాన్యంగా అంటూ వుండే వారము. వారిరువురు ఏకంగా పనిచేసి ఇరువురు గూడ ఒక్క సంవత్సరములోనే అక్కన

మా దన్నలవలె మనదేశం నుంచి మన కళ్ళముందునుంచి వెళ్ళిపోయారు ఈ దేశములో స్వైతే వారి పని వారు పూర్తిచేశారు ఇక ఈ ఆంధ్ర దేశాన్ని నడిపించేటటువంటి బాధ్యతలంతా గూడా ఇక్కడ ఉండే నాయకులమీద వుంది అలాంటి నాయకుల ధైర్యము, సాహసము, ఉత్సాహము, కార్య దీక్షలలో సాంబమూర్తిగారిని ఆదర్శంగా పెట్టుకోవలయును నిరంతరం వారిని మనస్సులో పెట్టుకొని వారి ఆత్మకి శాంతి కలగాలని ప్రార్థించవలయును వారి కుటుంబానికి ఏదో కొంత సహాయం చేశారు కాని యింకా ఏమైనా తోడ్పడడము మంచిదని చెప్తున్నాను మీరంతా ఈ సభను యింతటితో ఈ పూటకు వారి గౌరవార్థము ఆపుదల చేయుమని కోరుతూ సెలవు పుచ్చుకుంటున్నాను

మిస్టర్ స్పీకర్ శ్రీ సాంబమూర్తిగారి మరణానికి సభానాయకులు వివిధ పక్షాల నాయకులు, యితర గౌరవ సభ్యులు, స్త్రీల తరఫున శ్రీమతి అమ్మన్నరాజాగారు తమ గాఢమైన సంతాపాన్ని తెలిపారు సాంబమూర్తిగారు నాకంటే అయిదు సం॥లు చిన్నవాడు నేను నా చిన్నప్పటినుండి ఆయనను ఎరుగుదును అంటే హోంరూల్ ఉద్యమకాలంనుంచి ఎరుగుదును కలిసి పని చేశాము "వందేమాతరము" ఉద్యమము వచ్చినప్పుడు దానిలో ప్రవేశించ లేదు అనిబిసెంటు నాయకత్వంలో హోంరూల్ లో పని చేశాము 1919 వ సంవత్సరంలో మేమిద్దరం గూడ ఒక క్రిమినల్ కేసు ([illegible]) బెజవాడలో నడుపుతూ ఉండేవారము ఆ క్రిమినల్ కేసులో నాకు గూడా [illegible] యిచ్చారు ఇద్దరం గూడా పని చేస్తుండేవారము ఆయన నాదగ్గరకు వస్తూ పోతుండేవారు

1920 వ సంవత్సరంలో మేము ఇద్దరం కూడా కలకత్తాపోయి మహాత్మాగాంధీ యొక్క నాయకత్వం అవసరమని ఆ స్పెషల్ కాంగ్రెసులో ఆయన పక్షాన పనిచేశాము ఎందుకంటే అప్పుడు అభిప్రాయ భేదము వచ్చింది 1920 వ సంవత్సరం సెప్టెంబరులో జరిగినటువంటి స్పెషల్ కాంగ్రెస్ మానవ చరిత్రలోనే ఒక ప్రముఖ్యమైన ఘట్టం ఎందుకంటె మహాత్మాగాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ అంగీకరిస్తుందా? లేదా? భారత దేశము అంగీకరిస్తుందా లేదా? తద్వారా ప్రపంచానికి ఆయన నాయకుడౌతాడా? లేదా? అన్నటువంటి గొప్పవిషయం నిర్ణయింపవలసి వచ్చింది ఆయన యొక్క non co operation and non violence తీర్మానాన్ని పెద్దలంతా ప్రతిఘటించారు చాలామంది పెద్దలు ప్రతిఘటించారు మేమంతా అప్పుడు చిన్న రకంవారము దుగ్గిరాల బలరామ కృష్ణయ్య, నేను, సాంబమూర్తిగారు దానిని బలపరిచాము మాకంటె పెద్దలైన ఆంధ్ర దేశములోనివారు దానిని బలపరచలేదు వారిపేర్లన్నీ నేను చెప్పవలసిన పనిలేదు కాబట్టి అప్పటినుండి మేము కలిసి యున్నాము

ఆయన చనిపోకముందు అనగా పోయిన సంవత్సరము ఆయన అతి దరిద్రములో బాధపడుతుంటే, కుటుంబము అత్యంతమైన కష్టములపాలై వుంటే భారత ప్రభుత్వంవారు కొంత ధనాన్ని, స్నేహితులు కొంత ధనాన్ని ప్రోగుచేసి 17 వేల రూప్యములు ఆయన జీవించి ఉన్నంతకాలం వైద్యానికి వగైరాలకు ఖర్చుపెట్టగా తర్వాత ఏమైనా మిగిలితే ఆయన ఏకైక పుత్రికకు చెందునట్లు ఇచ్చారు ఆ సభకు నన్ను, లోకసభ—స్పీకరైనటువంటి అనంతశయనం అయ్యంగారిని తీసుకొని వెళ్ళారు

లనుమానం కలిగింది సరే తీసుకొని పెళ్ళి జైలులో పడేశారు 1929 వ సంవత్సరములో ఆ పెోస్టరుగా ప్రతి ఉద్యమములో కూడ ముందడుగువేసే వారు త్యాగములో గాంధీగారి అంత ఆస్తి కూడ లేకుండ చేసుకొనేవారు శ్రీ సాంబమూర్తిగారు All India కాంగ్రెసుకు అధ్యక్షులుగా వుండేవారు అందు వల్లనే శ్రీసాంబమూర్తిగారు ఆంధ్ర దేశములోనే గాక అఖిల భారత దేశములోను ఒక ప్రఖ్యాత పురుషుడుగా పేరు పొందారు గాంధీగారు ఏ విధముగా ఖద్దరు వూసుకొని వుంటారో ఆ విధముగానే యితడు కూడ గుడ్డలు కట్టు కున్నట్లే ఏ మాత్రం ఆస్తిలేకుండా బ్రతికినారు సమైక్య మద్రాసు రాష్ట్రములో శ్రీ సాంబమూర్తిగారిని శ్రీ సి రాజగోపాలాచారిగారు స్పీకరుగా వుండమన్నారు చాలా ధైర్యముతో పనిచేశారు అందుచేతనే యితనంటే సి రాజగోపాలాచారిగారికి చాలా గౌరవము తరువాత 1940-41 వ సంవత్సరంలో మమ్మల్నందరిని డిటెన్యూలుగా తీసుకొని వెళ్ళారు అప్పుడు కూడ కమ్యూనిస్టు సోదరులతో కలసి ఒక సంవత్సరము వెల్లూరు జైలులో వున్నాము అందులో శ్రీసాంబమూర్తిగారు కూడ వున్నారు మమ్మల్నిద్దరిని సత్యాగ్రహము చేయకముందే విజయవాడలో ఒంగోలు నోటీసు ఇస్తే ఆ రోజు రాత్రి నన్ను తీసుకొని వచ్చారు మద్రాసు నుండి శ్రీసాంబమూర్తిగారిని డిటెన్యూగా తీసుకొని వచ్చారు కొన్నాళ్ళు కలిసి డిటెన్యూలుగా వున్నాము తరువాత మనవారంత సత్యాగ్రహాలు చేసినప్పుడు జైళ్ళలో వున్నాము మొదలగునవి తిరుచునాపల్లి మొ॥ ప్రదేశాలలో జరిగినవి 1942 లో శ్రీసాంబమూర్తిగారు శ్రీ సి రాజగోపాలాచారిగారితో కలిసి వెళ్ళినారు మహాత్మాగాంధీగారి దగ్గరకు వెళ్ళేటప్పుడు ఆంధ్రదేశ పరిస్థితి ఎట్లావుంటుందో తెలుసుకొనడానికి నా దగ్గరకు వచ్చారు సి ఆర్ తో కలిసి బాగానే వుంటుందని అన్నాము అంతరము మహాత్మాగాంధీగారు చెప్పిన ప్రకారము వింటావాని అన్నాము శ్రీసాంబమూర్తిగారు "నేను శ్రీ సి రాజగోపాలాచారిగారితో వెళతా నన్నారు" (1942 లో) అందువల్ల అతను మాతో రాలేదు తరువాత వచ్చి నన్ను పట్టుకొని పోయినారనుకోండి అది వేరే సంగతి ఆ తరువాత అందరికంటె ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆంధ్ర రాష్ట్ర సంపాదనలో ఉపవాస దీక్ష పూనారు ఉపవాసం చేసి కఠోరదీక్షతో ఆయన చనిపోయే స్థితిలో వుంటే ఆయనను ఎవరి యింటి దగ్గర చూస్తూ చూస్తూ వుంటుతారు! అదొక పిశాచమువంటి వ్యవహారము అప్పుడు శ్రీ సాంబమూర్తిగారు యింటి దగ్గర పెట్టుకొని అతనిని అన్నివిధముల ప్రోత్సహించారు ఆయనతో పాటు శ్రీసాంబ మూర్తి కూడ స్మశానానికి వెళ్ళారు దానితో మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చింది తరువాత విశాలాంధ్ర ఉద్యమములో నాకు కుడి భుజముగా వుండి శ్రీసాంబమూర్తి నాకత్యంత సహాయము చేశినారు మేము వరంగల్‌లో 1955 లో పెట్టిన convention కు ఆయన, శ్రీ ప్రకాశంగారు వచ్చారు ఆ తరువాత హైదరాబాద్‌లో పెట్టినటువంటి రెండు సభలకు కూడ వచ్చారు "ఏమిటోయ్ కాళేశ్వరరావు, విశాలాంధ్ర, హైదరాబాద్ అంటావు, మదరాసు సంగతి యేమిటని" ప్రశ్నించారు "మద్రాసుతో నాకు సంబంధము లేదని" చెప్పాను మదరాసు విశాలాంధ్రలో భాగము కాదని చెప్పాను హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర కావాలి లేకపోతే అవసరము లేదని చెప్పాను శ్రీసాంబమూర్తి ఒక త్యాగమూర్తి ఈయన కొల్లాయి గుడ్డలు కట్టుకుంటె ఒక మహాఋషివలె కనిపిస్తాడు ఈతనిలో ఉత్తేజము ఒక విధమైన

భావోద్రేకము సేవాపరాయణత్వము మూర్తీభవించి వున్నాయి ఈతను తరువాత మద్రాసులో వుంటూ జబ్బు పడినారు మదరాసు ఆంధ్రులకు లభించేటట్లు చేయాలని మళ్లీ యీతను అక్కడ ఆంధ్రమహాసభను నిర్మించారు అక్కడ ఆంధ్ర మహిళా సభకు చాలా డబ్బు సహాయం చేసి అదంతా బాగుచేశారు ఈతనికి ఒకర్తె కూతురు ఒకర్తె కోడలున్నూ, యీమెకు ఎప్పుడూ సుస్తిగావుంటూండేది తరువాత కాకినాడ వెళ్లారు జబ్బు పడినారు ఈతను **recover** అవుతారా అనే భయముతో వుండేవాళ్లము ట్లా వుంటూండగా మొన్న రెండవ తారీకున పరమపదించారు ఈయన యొక్క జీవితము ఒక మహా గొప్ప జీవితము సర్వసేవా, సర్వసంఘ పరిత్యాగము కలిగినటువంటి జీవితము అందువల్ల స్వతంత్ర భారతము, ఆంధ్రరాష్ట్రము, విశాలాంధ్ర యీ మూడు చూడగలిగినారు నేను (స్పీకరుగా కాదు సభ్యుడుగా) శ్రీ అనంతశయనం అయ్యంగారు గారితో కలిసి 1956 లో అతనివద్దకు వెళ్లాను అప్పటికి విశాలాంధ్ర యేర్పడలేదు ఏర్పడబోతున్నది 1956 లో అంతా రాబోతున్నది గనుక యీతనిది ఎప్పుడూ గొప్ప జీవితము సంపూర్ణమైన సమగ్రమైన జీవితము ఈతనికి పండితులయందు చాలా అనురాగము కలదు అసలు వాళ్ల కుటుంబమే వేదపండితులది అందు చేతనే వేదపండితులంటె యీయనకు చాలా గౌరవము అటువంటి సాంబమూర్తిని భారత దేశము, ఆంధ్రదేశము నేడు కోల్పోయినది ఇతను ఒక సుపుత్ర రత్నము ఈతని జీవితము అన్ని రంగాలలోను ఆ విధముగానే వుంటూవుండెను కాబట్టి మీరంతా చెప్పినటువంటి దానితో నేను కూడ ఏకీభవిస్తూ యీ తీర్మానము మీ యెదుట పెట్టుతున్నాను ఇందులో ఒక చిన్న వాక్యము చేర్చవచ్చు "A noble patriot who had given his all for the freedom of the country" అని చేరిస్తే చేర్చవచ్చు

All Members Yes, Yes

Mr Speaker I will now put the Resolution with the amendment to the vote of the House

The question is

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Bulusu Sambamurthy, Former Speaker, Madras Legislative Assembly, and a noble patriot who had given his all for the freedom of the country, and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

The Resolution was adopted *nem con*, all Members standing in silence.

మిస్టర్ స్పీకర్ —ఈ రోజున మన సభా నాయకుడు కోరినట్లుగా, సాంబమూర్తి గారు స్పీకరుగా, నాయకుడుగా ఆంధ్రదేశములో ఉత్తమ పురుషుడు కాబట్టి, యీతని కోసము

ఈమధ్య నేను వారి దర్శనం చేసుకొందామను కొన్నాను బెజవాడ వెళ్ళినాను గూడ కాని ఏదో కారణంచేత చేత నాకు సక్సెస్ చేసింది తర్వాత వెడదాము, వెడదాము అనుకొంటూ ఉండగానే వారు పరమపదించారు

మొదటినుండీ మేము ఇద్దరం అన్నిరంగాలలోనూ కలిసి పనిచేసినాము ఆయనకు ఉన్నటువంటి ప్రధానగుణము గొప్ప ధైర్యం ఆంధ్రదేశ నాయకులలోనే కాదు భారతదేశ నాయకుల లోనూ గూడ ధైర్యశాలులలో మొదట శ్రేణికి చెందిన వారు శ్రీ సాంబమూర్తి ఎనుపమాన త్యాగశక్తి కలవారు ఆయన సూటు, బూటు వేసుకొని, Necktie కాలరు ధరించే వారు

ఒక గౌరవ సభ్యుడు —మీరు ఎప్పుడూ వేయలేదా ?

మిస్టర్ స్పీకర్ — నేను ఎప్పుడు Necktie కాలరు వేసుకొనే వాడను కాను నేను ఏదో అర్థదాస్య ఎనిపిస్తే ఎప్పుడూ ఇలాగే వున్నాను ఐతే స్లీడం ప్రాక్టీసు చేసేటప్పుడు ఒక సిల్కు గుడ్డను వేసుకొనేవాడను అంతే భేదం నల్లకోటు గుడ్డలు గూడ మా తరంలో అడుగలేదు

ఆయన ఆవిధంగా వేసుకొని మోటారు మైకిల్ పై ఎక్కడపడితే అక్కడ గోదావరి గోదావరి జిల్లాలో తిరుగుతూండేవారు ఏ క్రిమినల్ కోర్టులోనూ ఆయనే ఒక పెద్ద క్రిమినల్ లాయరు కలకత్తానుండి తిరిగి రావడంతోటే non cooperation and non violence తీర్మానాన్ని అనుసరించి శాసన సభ అభ్యర్థిత్వాలను వదలిపెట్టాలి కోర్టులకు పోకూడదని వారు పెద్ద ప్రచారాన్ని సాగించారు అంత ఒక్క సంవత్సరం బట్టలు ధరించారు ఆ ధరించడంలో ఆయన ఆస్తియావత్తూ పోగొట్టుకున్నాడు ఉంటే లాయరుగా సంపాదించి అవతల ఏదో ఆస్తి ఉండడము కాదు ఎంత సంపాదించినా లెక్కలు ఎంచేవాడు కాదు, ఎందుకంటే ఆయనకు ఉన్నటువంటి గొప్ప గుణమేమిటంటే అతి ఔదార్యం "లేదు యీ" అనేవాడు ఆయనకు ఎంత ఇచ్చినా ఇతరులకు ఇచ్చేవాడు ఏమీ మిగలడు ఉచ్చబాధలంటే ఆయనలో లందువల్ల ఆయనకు ఇచ్చి ప్రయోజనంలేదు ఆ మోస్తరుగా ఆయన అతి ఔదార్య స్వభావం అందువల్ల ఆయనకు ఏమీ మిగలలేదు కొన్నాళ్ళు గుడ్డ కట్టుకొనేవాడు పెంట్రప్పగారు చెప్పినట్లు 1921 వ సంవత్సరంలో జాతీయ జెండా ప్రతిష్ఠకోసం అత్యంతమైన పోరాటము సలిపి జైలులోకి వచ్చినటువంటివారు

నేను జైలుకు వెళ్ళేటప్పటికి అప్పుడే ఆయన గెట్ మాత్రి జైలులో సిద్ధంగా వున్నారు అక్కడ కలుసుకొన్నాము అప్పటి నుంచి ప్రతి దానిలో శ్రీ సాంబమూర్తి ప్రముఖ పాత్ర వహిస్తూ వుండేవారు అతను మొదటి శ్రేణికి చెందిన నాయకుడు అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశము మార్చి 1921లో విజయవాడలో జరిగింది అప్పుడు arrangements అంతా మేము చేయవలసి వచ్చింది 1933 లో కాకినాడలో ఈ సమావేశము మళ్ళ జరిగింది శ్రీ సాంబమూర్తిగారు జనరల్ సెక్రెటరీగా అక్కడ ఏర్పాట్లన్నీ చేయుడము జరిగింది ఆ రోజుననే ఆయన ఏకైక పుత్రుడు మరణించాడు సూతకములో వున్నప్పటికీ అదే యేమీ లక్ష్య

బట్టి అతను arrangements అన్నీ ఉపాయకర ప్రదముగా చేశారు మొత్తము భారత దేశములో దిగ్విజయముగా జరిగినటువంటి కాంగ్రేసు సమావేశాలలో కాకినాడలో జరిగిన సమావేశము ఒకటి అంద చేతనే సరోజనీనాయుడు సాంబమూర్తి అంత ధైర్య శీలుడు లేడని చెప్పారు నేను ఒకసారి మహాత్మాగాంధీగారితో చెప్పాను "He is really a bold man" అన్నారు ఆయన ఆయనకు జైలు పోతేగాని తోచదు బ్రిటిష్ వారితో పోట్లాడితేనే గాని తోచదు 1923 వ సంవత్సరములో నాగపూర్ సత్యాగ్రహం లో పాల్గొన్నారు తరువాత 1928 వ సంవత్సరములో మేమంతా యింకా గాంధీగారితో పాటు వున్నాము అప్పుడ theory ఏమిటంటే "Dominion status is not possible If it is not possible complete Independence" అని మేము కూడ అనుకున్నాము అప్పుడు శ్రీ సుభాష్‌చంద్రబోసు, శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఆయన independent గా వున్నారు 1928 సం లో ఓట్లు జరిగాయి అందులో ఒక విధమైనటువంటి తీర్మానము పెట్టాము ఒక సంవత్సరము మీకు టైము యిస్తాము ఈ సంవత్సరములో Dominion Status యివ్వక పోయినట్లయితే మేము సంపూర్ణ స్వాతంత్ర్యము పుచ్చుకుంటాము అని తీర్మానము కలకత్తా కాంగ్రేసులో పెట్టాము దానికి నెహ్రూగారు అధ్యక్షత వహించారు మేమంతా కూడ గాంధీగారి పక్షమున ఓటు చేశాము సాంబమూర్తిగారు, సుభాస్‌చంద్రబోసుగారు, జవహరలాల్ నెహ్రూగారు అంతా ఆ తీర్మానాన్ని ఆమోదించక వ్యతిరేకముగా ఓటు చేశారు అయితే నేమి యింటూ మహాత్మా గాంధీగారు పెద్దవారు వుండడము చేత మేమే గెల్చుకున్నాము ఇది ఒక ముఖ్యమైన సంగతి మరల ఒక సంవత్సరము ఇంగ్లీష్ వారికి వాయిదా యిచ్చాము గాని వారు Dominion, Status యివ్వలేదు. అందుచేత ఆ సంవత్సరము స్వాతంత్ర్య తీర్మానము లాహోరులో కలసి పెట్టుకున్నాము ఇదంతా 1929 వ సంవత్సరంలో జరిగింది అప్పుడు మేమంతా జైళ్లకు వెళ్లవలసి వచ్చింది శ్రీ సాంబమూర్తిగారు మాకంటే 4 రోజులు ముందుగానే జైలుకు వెళ్లారు ఉప్పు సత్యాగ్రహం జరిగిన రోజులలో నేను బొంబాయి మహాత్మాగాంధీ గారిని receive చేయడానికి వెళ్లాను అప్పుడు అధ్యక్షులు లేరు నేను జనరల్ సెక్రటరీగా వుండే వాడిని మహాత్మాగాంధీగారు లండన్‌లో రౌండ్ టేబిలు సమావేశమునకు హాజరయి తిరిగి బొంబాయి వచ్చిన తరువాత మేమంతా కలసి అక్కడ నుంచి వచ్చేశాము మేము వచ్చేసరికి కాకినాడలో శ్రీసాంబమూర్తిగారు మరణించారన్న పుకారొకటి పుట్టింది ఆయన రక్తము కక్కుకొనేటట్లు తలకాయపైన, భుజాలపైన కొట్టారు ఆమోస్టరుగా వస్తున్న కమాల్‌పాషా, డప్పుల సుబ్బారావు ఆ పని చేశారు ఇదంతా East Godavari లో జరిగింది తరువాత వాడపల్లి riotingలో ప్రజలను కాల్చడము జరిగింది మహాత్మాగాంధీ గారితో మేమందరే రోజులలో వాడపల్లిలో మేమంతా కమిటీ మెంబర్లుగా వున్నాము ఆ విధమయినటువంటి బాధలన్నింటిని పడి బ్రతికినారు ఆ తరువాత మేమంతా స్వాతంత్ర్యము అంటుంటే, ఆయన 1928 లోనే స్వాతంత్ర్యము అన్నారు ఈ స్వాతంత్ర్యము యిప్పుడు లేదా అని సుభాస్‌చంద్రబోస్ గౌహతీ కాంగ్రెసులో అన్నారు. అప్పుడు శ్రీనివాస్ అయ్యంగార్ అధ్యక్షులు అందువల్ల ఆయన అధ్యక్షుడుగా వున్నప్పుడు ఈయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి తీసుకున్నారు దేశమంతా జరిగిన అల్లర్లలో ప్రముఖ పాత్ర వహించి రానేవచ్చారు ఇతను Working Committee లో వుండే మనిషేనా అను

లనుమానం కలిగింది సరే తీసుకొని వెళ్ళి జైలులో పడేశారు 1929 వ సంవత్సరములో ఆ పోస్టరుగా ప్రతి ఉద్యమముతో కూడ ముందడుగువేసే వారు త్యాగములో గొప్పవదమంత ఆస్తి కూడ లేకుండ చేసుకొనేవారు శ్రీ సాంబమూర్తిగారు All-India సేవాదళమునకు అధ్యక్షులుగా వుండేవారు అందు వల్లనే శ్రీసాంబమూర్తిగారు మన ఆంధ్రదేశములోనే గాక అఖిల భారత దేశములోను ఒక ప్రఖ్యాత పురుషుడుగా పేరు పొందారు ఆ సాంబశివుడు ఏ విధముగా బూడిద పూసుకొని వుంటారో ఆ విధముగానే యితను కూడ బూడిద పూసుకున్నట్లు ఏ మాత్రం ఆస్తిలేకుండా బ్రతికినారు అవిభక్త మద్రాసు రాష్ట్రములో శ్రీసాంబమూర్తిగారిని శ్రీ సి రాజగోపాలాచారి గారు స్పీకరుగా వుండమన్నారు చాలా ధైర్యసాహసాలతో పని చేశేవారు అందుచేతనే యితనంటే సి రాజగోపాలాచారిగారికి చాలా గౌరవము తరువాత 1940-41 వ సంవత్సరం లో మమ్మల్నందరిని డిటెనూలుగా తీసుకొని వచ్చారు మేము కూడ కమ్యూనిష్టు సోదరులతో కలసి ఒక సంవత్సరము వెల్లూరు జైలులో కాపురము చేశాము అందులో శ్రీసాంబమూర్తిగారు కూడ వున్నారు మమ్మల్నిద్దరినీ సత్యాగ్రహము చెయ్యనివ్వలేదు విజయవాడలో ఒండా నోటీసు ఇస్తే ఆ రోజు రాత్రి నన్ను తీసుకొని వచ్చారు మద్రాసు నుండి శ్రీసాంబమూర్తిగారిని డిటెన్యూగా తీసుకొని వచ్చారు కొంతమంది యిలాగా డిటెన్యూలుగా వున్నాము తరువాత మనవారంతా సత్యాగ్రహాలు చెయ్యడము జైళ్ళకు వెళ్ళడము మొదలగునవి తిరుచునాపల్లి మొ॥ ప్రదేశాలలో జరిగినవి 1942 లో మాత్రము ఆయన శ్రీ సి రాజగోపాలాచారిగారితో కలిసి వెళ్ళినారు మహాత్మాగంధీగారు మీరాబెన్‌గారిని ఆంధ్రదేశ పరిస్థితి ఎట్లావుంటుందో తెలుసుకొనడానికి నా దగ్గరకు పంపించారు మేమంతా కలిసి బాగానే వుంటుందని అన్నాము అందరము మహాత్మాగాంధీగారు చెప్పిన ప్రకారము వింటామని అన్నాము శ్రీసాంబమూర్తిగారు "నేను శ్రీ సి రాజగోపాలచారిగారితో వెడతానన్నారు" (1942 లో) అందువల్ల అతను మాతో రాలేదు తరువాత మమ్మల్ని పట్టుకొని పోయినారనుకోండి అది వేరే సంగతి ఆ తరువాత అందరికంటె ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆంధ్ర రాష్ట్ర సంపాదనలో ఉపవాస దీక్ష పూనారు ఉపవాసాలు చేసి కఠోరదీక్షతో ఆయన చనిపోయే స్థితిలో వుంటే ఆయనను ఎవరి యింటి దగ్గర చూస్తూ చూస్తూ వుంచుతారు! అదొక పిశాచమువంటి వ్యవహారము అప్పుడు శ్రీ సాంబమూర్తి తన యింటి దగ్గర పెట్టుకొని అతనిని అన్నివిధములా ప్రోత్సహించారు ఆయనతో పాటు శ్రీసాంబమూర్తి కూడ స్మశానానికి వెళ్ళారు దానితో మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చింది తరువాత విశాలాంధ్ర ఉద్యమములో నాకు కుడి భుజముగా వుండి శ్రీసాంబమూర్తి నాకత్యంత సహాయము చేశినారు మేము వరంగల్‌లో 1955 లో పెట్టిన convention కు ఆయన, శ్రీ ప్రకాశంగారు వచ్చారు ఆ తరువాత హైదరాబాద్‌లో పెట్టినటువంటి రెండు సభలకు కూడ వచ్చారు "ఏమిటోయ్ కాళేశ్వరరావు, విశాలాంధ్ర, హైదరాబాద్ అంటావు, మదరాసు సంగతి యేమిటని" ప్రశ్నించారు "మద్రాసుతో నాకు సంబంధము లేదని" చెప్పాను మదరాసు విశాలాంధ్రలో భాగము కాదని చెప్పాను హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర కావాలి లేకపోతే అవసరము లేదని చెప్పాను శ్రీసాంబమూర్తి ఒక త్యాగమూర్తి ఈయన కొల్లాయి గుడ్డను కట్టుకుంటె ఒక మహా ఋషివలె కనిపిస్తాడు ఈతనిలో ఉత్సాహము ఒక విధమైన

భావోద్రేకము సేవాపరాయణత్వము మూర్తీభవించి వున్నాయి ఈతను తరువాత మద్రాసులో వుంటూ జబ్బు పడినారు మదరాసు ఆంధ్రులకు లభించేటట్టు చేయాలని మళ్లీ యాతను లక్కడ ఆంధ్రమహాసభను నిర్మించారు అక్కడ ఆంధ్ర మహిళా సభకు చాలా డబ్బు వసూలు చేసి లదంతా బాగుచేశారు లతనికి ఒకర్తె కూతురు ఒకర్తె కోడలు కుడ, యామెక్క ఎప్పుడూ సుస్తిగావుంటుండేది తరువాత కాకినాడ వెళ్లారు జబ్బు పడినార ఈతను **recover** అవుతారా అనే భయముతో వుండేవాళ్లము ఎట్లా వుంటుండగా మొన్న రెండవ తారీకున పరమపదించారు ఈయన యొక్క జీవితము ఒక మహా గొప్ప జీవితము సర్వసేవా, సర్వసంఘ పరిత్యాగము కలిగినటువంటి జీవితము లందువల్ల స్వతంత్ర భారతము, ఆంధ్రరాష్ట్రము, విశాలాంధ్ర యీ మూడు చూడగలిగినారు నేను (స్పీకరుగా కాదు సభ్యుడుగా) శ్రీ అనంతశయనం అయ్యంగారు గారితో కలిసి 1956 లో అతనివద్దకు వెళ్లాను అప్పటికి విశాలాంధ్ర యేర్పడలేదు ఏర్పడ బోతున్నది 1956 లో అంతా రాబోతున్నది గనుక యీతనిది ఎప్పుడూ గొప్ప జీవితము సంపూర్ణమైన సమగ్రమైన జీవితము ఈతనికి పండితులయందు చాలా అనురాగము కలదు అసలు వాళ్ల కుటుంబమే వేదపండితులది అందు చేతనే వేదపండితులంటె యీయనకు చాలా గౌరవము అటువంటి సాంబమూర్తిని భారత దేశము, ఆంధ్రదేశము నేడు కోల్పోయింది ఇతను ఒక సుపుత్ర రత్నము ఈతని జీవితము అన్ని రంగాలలోను ఆ విధముగానే వుంటూవుండెను కాబట్టి మీరంటా చెప్పినటువంటి దానితో నేను కూడ ఏకీభవిస్తూ యీ తీర్మానము మీ యెదుట పెట్టుతున్నాను ఇందులో ఒక చిన్న వాక్యము చేర్చవచ్చు "A noble patriot who had given his all for the freedom of the country" అని చేరిస్తే చేర్చవచ్చు

All Members Yes, Yes

Mr Speaker I will now put the Resolution with the amendment to the vote of the House

The question is

" That this House places on record its deep sense of sorrow at the demise of Sri Bulusu Sambamurthy, Former Speaker, Madras Legislative Assembly, and a noble patriot who had given his all for the freedom of the country, and conveys its deep sense of sympathy to the members of the bereaved family "

The Resolution was adopted *nem con*, all Members standing in silence

మిస్టర్ స్పీకర్ —ఈ రోజున మన సభా నాయకుడు కోరినట్టుగా, సాంబమూర్తి గారు స్పీకరుగా, నాయకుడుగా ఆంధ్రదేశములో ఉత్తమ పురుషుడు కాబట్టి, యీతని కోసము

మనము యీ రోజున సభ వాయిదా వేసుకుందాము రేపు మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశము యేర్పాటు చేసుకుందాము

The House then adjourned till Two of the Clock on Wednesday, the 19th February, 1958
